

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి, అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) కదిరవన్ పలని, అధికారులు



బేగంపేటలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ కార్పొరేటర్ ఎ.మహేష్ యాదవ్ తదితరులు



బంజారాహిల్స్‌లోని బీజేపీ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి తదితరులు

మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

హైదరాబాద్‌సిటీ/బంజారాహిల్స్/బేగంపేట/ఎర్రగడ్డ/బోరబండ/అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. ఆయన సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆమె పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించేందుకు పాపన్నగౌడ్ ఎంతో కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. పాపన్నగౌడ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) కదిరవన్ పలని, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

- ఎర్రగడ్డ హేమావతి నగర్‌లో నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్, సురేష్‌గౌడ్, ఇమ్రాన్, హన్మంత్‌రావు, గౌస్, శశి, రషీద్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు యాకమ్మ, కుమారి, వెంకటేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, శేఖర్‌గౌడ్, సత్తిగౌడ్, రాజ్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.
- బీకేగూడలోని యాష్ జిమ్ ప్రాంగణంలో తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్‌గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బల్కంపేట రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శంకర్‌గౌడ్, ప్రభుగౌడ్, బొడ్డు ప్రసాద్‌గౌడ్, శ్రీహరి గౌడ్, మధుగౌడ్, పండరి నాథ్, సత్యనారాయణ, ఆవుల నరసింహ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



బీకేగూడలో నివాళులర్పిస్తున్న రమేష్‌గౌడ్, కృష్ణగౌడ్, శంకర్‌గౌడ్ తదితరులు



ఎర్రగడ్డ హేమవతి నగర్‌లో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



హైడ్రా కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కమిషనర్ ఏవీ రంగనాథ్



అమీర్‌పేటలో నివాళులర్పిస్తున్న శైలేష్‌గౌడ్, జల సురేష్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, రామకృష్ణగౌడ్, గౌలికార్ ప్రదీప్, పురుషోత్తం, వెంకట్ నాయుడు, మహేందర్‌రెడ్డి, తదితరులు



బోరబండ గౌడ సంఘం ఆధ్వర్యంలో సైట్-2 కాలనీలోని విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా తదితరులు



జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సతీష్ కుమార్, రాజిరెడ్డి, రాజ్‌రెడ్డి, తదితరులు

జలమండలిలో కారుణ్య నియామకాలు చేపట్టాలి

పంజాగుట్ట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జలమండలిలో కారుణ్య నియామకాలు చేపట్టి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు సి.సతీష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కాంగార్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి, తెలంగాణ వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కళ్లెం రాజ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభ్యర్థనను యాజమాన్యం పక్కనపెట్టి, కారుణ్య నియామకాలపై ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు. దరఖాస్తు అందజేసిన పది పని దినాలలోపు కారుణ్య నియామక ప్రతిపాదనను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, మరణించిన ఉద్యోగులపై ఆధారపడిన వారిని నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అధిక పని చేసిన ఉద్యోగులకు ఓటి చెల్లించాలని, డైలీ వేజ్ ఉద్యోగులకు ఎస్ఎస్ఆర్ రేట్స్ ప్రకారం వేతనాలు చెల్లించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట ఆయా యూనియన్‌ల నాయకులు అల్లి శ్రావణ్ కుమార్, ఎండీ జహంగీర్, బి.దేవేందర్, అక్తర్ అలీ, భూమయ్య, సీతయ్య, సి.రాజు, కె.ఆనంద్‌రెడ్డి, అజయ్‌నాథ్, లక్ష్మణ్ యాదవ్, గౌస్‌పాషా, బి.మహేష్ పాల్గొన్నారు.



వావన్ జువెలరీని ప్రారంభిస్తున్న నటుడు విశ్వక్ సేన్, సినీ దర్శకుడు కేవీ అనుదీప్

వావన్ జువెలరీ షోరూమ్ ప్రారంభం

బంజారాహిల్స్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నటుడు విశ్వక్ సేన్ సోదరి వన్మయి ఫిల్మ్‌నగర్‌లోని రోడ్డు నెంబర్.8, సాయిబాబా మందిరం సమీపంలో ఏర్పాటు చేసిన వావన్ జువెలరీ షోరూమ్‌ని నటుడు విశ్వక్ సేన్, సినీ దర్శకులు కేవీ అనుదీప్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రెండ్‌కు అనుగుణంగా వస్తున్న ఆభరణాలు యువతను ఆకట్టుకుంటున్నాయన్నారు. జువెలరీ కలెక్షన్ కొత్తగా ఉంటేనే తగిన ఆదరణ లభిస్తుందన్నారు. నిర్వాహకురాలు వన్మయి మాట్లాడుతూ ప్రతీ ఆభరణం అత్యంత శ్రద్ధ, నైపుణ్యంతో రూపొందించామని, ఎమరాల్డ్స్, రూబీలు, డైమండ్‌లతో సిద్ధమైన జువెలరీ విశేషంగా ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.

'ప్రభుత్వం పింఛన్ల పెంపు హామీని అమలు చేయాలి'

సరూర్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన పింఛన్ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో తమ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఎ మ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. పింఛన్ల పెంపు డిమాండ్‌తో సెప్టెంబరు 9న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభపై చర్చించే నిమిత్తం ఆదివారం రాత్రి బడంగ్‌పేట్‌లోని పీఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, వితంతు పింఛన్లను పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సదరు హామీని విస్మరించిందని విమర్శించారు. ఎంతో ఉద్యమ చరిత్ర ఉన్న ఎమ్మార్పీఎస్, పింఛన్ల పెంపు అంశంపై సైతం ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నదని స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వాన్ని మేల్కొలపడానికి గాను సెప్టెంబరు 9న పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బాబుమాదిగ, రవిమాదిగ, కృష్ణమాదిగ, అమ్రేశ్‌మాదిగ, సుధాకర్, ప్రభాకర్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.



చదర్ సమర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వజ్రనాథ్

ముగిసిన సలీం బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు

బోరబండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రహ్మత్ నగర్ డివిజన్ ఎస్. బాబానగర్‌లో సలీంబాబా దర్గా 69వ ఉర్సు ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. రెండు రోజులపాటు జరిగిన ఉత్సవాల్లో పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి రహ్మత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి ఉత్సవాలలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాగంటి వజ్రనాథ్ దర్గాకు చదర్ సమర్పించి దువా చేశారు. దర్గా నిర్వాహకులు రహీం ఖాన్, నయీమ్ ఖాన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ గావించారు.



జెక్ కాలనీలో మొక్క నాటుతున్న కాలనీవాసులు

జెక్ కాలనీలో వనమహోత్సవం

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీలో సోమవారం వన మహోత్సవాన్ని కాలనీ వాసులు నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులు సుమారు 200కు పైగా మొక్కలను కాలనీవాసులకు అందజేశారు. కాలనీలోని పలు ప్రాంతాల్లో జెక్ కాలనీ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు డా.మల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, కాలనీ ప్రతినిధులు రాజు, కొండ్రాజు, సుబ్బరాజు, వెంకట్ సోమ, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల లోగిల్లు వెంకటగిరి గల్లీలు : బీజేపీ

యూసుఫ్‌గూడ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి గల్లీలు సమస్యలకు నిలయంగా మారాయని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి అన్నారు. వెంకటగిరిలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దీపక్‌రెడ్డి మాట్లాడుతూ కొంతకాలంగా వెంకటగిరి గల్లీలలో అభివృద్ధి కార్యక్రమాల పేరుతో రోడ్లను తవ్వి వదిలేశారని, మ్యాన్‌హోళ్ల మరమ్మతులు చేపట్టకుండా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, అట్లూరి రామకృష్ణ, కాట్రాజ్ రాజు, పులిరాం పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వివిధ కేసుల్లో పట్టుబడిన 7 ద్విచక్ర వాహనాల వేలంపాటను నేడు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు అమీర్‌పేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పటేల్ బానోత్ తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వ్యక్తులు ధరావత్ చెల్లించాలని ఆయన సూచించారు. వాహనం దక్కించుకోని వారు ధరావత్ తిరిగి తీసుకోవచ్చని ఆయన తెలిపారు.

వైద్య శిబిరాలు సామాజిక బాధ్యతకు నిదర్శనం

- గవర్నర్ జిష్ణుదేవ వర్మ

హైదరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలు కేవలం వైద్య సేవ మాత్రమే కాదని, ఇది సామాజిక బాధ్యతకు నిదర్శనమని గవర్నర్ జిష్ణుదేవ వర్మ స్పష్టం చేశారు. రాజ్‌భవన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దివ్యాంగుల కోసం ఉచిత మెగా సర్జికల్ కరెక్షన్, హెల్త్ క్యాంపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, డిసెబుల్ ఫౌండేషన్ ట్రస్ట్, డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్, అగర్వాల్ సేవా దళ్, రవి హీలియోస్ హాస్పిటల్, పిట్టి ట్రస్ట్‌తో పాటు పలు ఇతర సంస్థలు సంయుక్తంగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఉచిత సర్జికల్ విధానాలు, రోగ నిర్ధారణ పరీక్షలు, కంటి పరీక్షలు, కళ్ల అద్దాలు అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ అంతరాలను తగ్గించడానికి ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థలు, వలంటీర్ల ఉమ్మడి కృషి అవసరం అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆమోదించిన దివ్యాంగుల హక్కుల చట్టం గురించి ప్రస్తావించారు. ఈ చట్టం దివ్యాంగులకు సాధికారత కల్పించిందని వివరించారు. ఈ సంవత్సరం నుంచి గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డ్స్‌లో దివ్యాంగుల కోసం ప్రత్యేక కేటగిరీని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పారా ఒలింపిక్ పతక విజేత జీవన్జీ దీప్తి, ఆదిత్య మెహతా ఫౌండేషన్లను అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాలను, కారుణ్య బదిలీల డిమాండ్లను ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కలెక్టర్ హరి చందన, గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవానీశంకర్, దివ్యాంగుల సహకార సంస్థ ఛైర్మన్ వీరయ్య పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం : తలసాని



ఎమ్మెల్యే తలసానిని ఆశీర్వదిస్తున్న అర్చకుడు

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్‌నగర్‌లోని లోధా అపార్ట్‌మెంట్ వెనక ఇండస్ట్రియల్ ఏరియాలోని శ్రీ పబ్బా ఆంజనేయస్వామి, శ్రీ నల్ల పోచమ్మ ఆలయాల పునర్నిర్మాణం పూజల్లో తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భూపాల్‌రెడ్డి, శివశంకర్, యాదగిరి, రాజు, పటేల్, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, ఖలీల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, జెక్‌కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కంజర్ల రమేష్(57) అనారోగ్యంతో మృతిచెందాడు. ఈయన కుటుంబసభ్యులను తలసాని పరామర్శించారు.

దుర్గానగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ డివిజన్‌లోని దుర్గానగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. సోమవారం అధికారులతో కలిసి ఆమె దుర్గానగర్‌లో పర్యటించారు. స్థానికులు పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ధ్వంసమయ్యాయని, పలు చోట్ల డ్రైనేజీ పొంగుతోందని తెలిపారు. రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులను విజయారెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యుడు జోగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయారెడ్డి

యాదగిరి నగర్ సమస్యలను పరిష్కరించాలి



వ్యర్థాల తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): యాదగిరి నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేశారు. స్థానిక కార్పొరేటర్ దేదీప్య సోమవారం యాదగిరి నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయని, తరుచూ మ్యాన్‌హోళ్లు పొంగి మురుగునీరు రహదారులపై ప్రవహిస్తోందని, తీవ్ర దుర్వాసన వస్తుండడంతో అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు తెలిపారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ వర్షాల వల్ల మ్యాన్‌హోళ్లు, నాలాల్లో వ్యర్థాలు నిండిపోవడంతో హైడ్రా సిబ్బందిని పిలిపించి వ్యర్థాలను తొలగించారు. బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. కలుషిత నీరు రాకుండా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు యాదవ్, లక్ష్మీ, సత్యనారాయణ, పూజారి బాలరాజు, కృష్ణ, దేవిసింగ్, తదితరులు ఉన్నారు.

మంత్రుల దృష్టికి నటరాజ్ నగర్ రోడ్డు పనులు

ఎర్రగడ్డ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ నటరాజ్ నగర్ రోడ్డు వైండింగ్ పనులను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేస్తానని కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అన్నారు. ఆస్తులు కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందేలా అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో సోమవారం ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఆనంద్ నగర్, న్యూ ప్రేమ్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలలో స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసిద్ధ, డీజీఎం వాహబ్, ఈఈ బద్రు, ఏఈ సంతోష్, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం ఛైర్మన్ మహ్మద్ మోసిన్ ఖురేషి, వైస్ ఛైర్మన్‌లు మహ్మద్ సర్దార్, మహ్మద్ కాజా పాషా, సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణకుమార్, నాయకులు ఇస్మాయిల్ ఖాన్, సయ్యద్ అలీ, సమీయుద్దీన్, నూరి, కృష్ణ, ఆకాష్, సల్మాన్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



ఖైరతాబాద్ గణపతి వద్ద ఏర్పాట్లను సమీక్షిస్తున్న పోలీసులు, ఇతర శాఖల అధికారులతో ఉత్సవ కమిటీల ప్రతినిధులు

భారీ గణపతి వద్ద ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

ఖైరతాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ భారీ గణపతి వద్దకు వచ్చే లక్షలాది మంది భక్తుల కోసం ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఇప్పటికే పలు శాఖల అధికారులు విడివిడిగా సమీక్షలు నిర్వహించగా సోమవారం అన్ని శాఖల అధికారులు ఒకేసారి సమావేశమై పలు ప్రాంతాల్లో కలియ తిరుగుతూ చేయాల్సిన పనులను సమీక్షించారు. పోలీసులు, జలమండలి, విద్యుత్ శాఖ, జీహెచ్ఎంసీ, రోడ్లు భవనాల శాఖ తదితర విభాగాల అధికారులు ఇందులో ఉన్నారు. భక్తులు వచ్చే మార్గాలను పరిశీలించి బారికేడ్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను పరిశీలించారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ, ఖైరతాబాద్ శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.



కర్రపూజ చేస్తున్న రహ్మత్ నగర్ చౌరస్తా గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు

గణపతి మంటపం ఏర్పాటుకు కర్ర పూజ

బోరబండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా రహ్మత్ నగర్ కూడలిలో మంటపం ఏర్పాటు కోసం రహ్మత్ నగర్ చౌరస్తా గణేశ్ ఉత్సవ సమితి వారు సోమవారం కర్రపూజ చేశారు. 40 ఏళ్లుగా కూడలిలో గణపతి మంటపం ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు బి.భవానీ శంకర్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మకు ప్రత్యేక అలంకారం

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం పురస్కరించుకుని బల్కంపేట ఎల్లమ్మను రోజుకో విధంగా అలంకరిస్తూ భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. సోమవారం అమ్మవారి మూల విరాట్‌ను పట్టుచీర, వివిధ రకాల పూల తో సుందరంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.



పూలు, పట్టు చీరతో అలంకరణలో బల్కంపేట ఎల్లమ్మ

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన అవివాహితుడు సుంకర శ్రీనివాస్(55) చిత్ర పరిశ్రమలో మేకప్ ఆర్టిస్టుగా పనిచేస్తూ రహ్మత్ నగర్ ఎం.ఎం.సి.సి స్కూల్ వెనక వైపు గల్లీలో స్నేహితులతో కలిసి అద్దెకు ఉంటున్నాడు. సోమవారం ఉదయం బాత్రూంకు వెళ్లి ఎంతకూ రాకపోవడంతో స్నేహితులు వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే 100కు సమాచారం అందించారు. 108 సిబ్బంది పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసుకున్న మధురానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయారెడ్డి

దుర్గానగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ డివిజన్‌లోని దుర్గానగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. సోమవారం అధికారులతో కలిసి ఆమె దుర్గానగర్‌లో పర్యటించారు. స్థానికులు పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ధ్వంసమయ్యాయని, పలుచోట్ల డ్రైనేజీ పొంగుతోందని తెలిపారు. రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులను విజయారెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యుడు జోగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున్

31న దివ్యాంగుల, పెన్షన్‌దారుల మహాసభ

బౌద్ధనగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండిలో ఈనెల 31న తలపెట్టిన దివ్యాంగులు, చేయూత పెన్షన్‌దారుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ కోరారు. సోమవారం సీతాఫల్‌మండి డివిజన్‌లో పలు ప్రాంతాల్లో వృద్ధులు, దివ్యాంగులు, మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4వేలకు పెంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభకు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు సి.దేవేందర్‌మాదిగ, సరోజ, పద్మ, మైసమ్మ, రాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.


రమాదేవికి నియామకపత్రం అందజేస్తున్న చెన్నయ్య, శ్రీనివాస్

మాల మహానాడు సికింద్రాబాద్ మహిళా అధ్యక్షురాలిగా రమాదేవి

అడ్డగుట్ట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మాల మహానాడు సికింద్రాబాద్ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలిగా తుకారాంగేట్‌కు చెందిన కేపీ రమాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆమెకు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, గ్రేటర్ అధ్యక్షుడు శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాలల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. చెన్నయ్య, శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాల మహానాడు సికింద్రాబాద్ అధ్యక్షుడిగా రమేష్

మాల మహానాడు సికింద్రాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఆజాద్ చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన నేతల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య నియామక పత్రాన్ని అందజేశారు. సికింద్రాబాద్ ఉపాధ్యక్షుడిగా నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కార్యదర్శిగా శేషయ్య, పద్మ తదితరులు నియమితులయ్యారు.


బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న సిద్ధార్థ కటి, శంకర్‌రావు తదితరులు

రైల్వే కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం

చిలకలగూడ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 86వ వార్షిక సర్వసభ్య సమావేశం సోమవారం మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అకాల మరణం పొందిన ముగ్గురు సభ్యుల కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ కటి, దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

● సుభాష్ చంద్రబోస్‌కు నివాళి


సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

- రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి)

● ఫలహారం బండి ఊరేగింపు


బన్సీలాల్‌పేట డివిజన్ న్యూబోయిగూడ బర్ల బాలయ్య దొడ్డిలో బీజేపీ యువమోర్చా డివిజన్ అధ్యక్షుడు సూరుటి కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర యువనాయకులు మర్రి పురురవరెడ్డి, యువ మోర్చా నాయకులు శ్రీకాంత్, పవన పటేల్, రాము, సత్యనారాయణ, తదితరులు

- పద్మారావునగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి)

పోరాట యోధుడు సర్వాయి పాపన్న

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్

బోయినపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ కొనియాడారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను బోయినపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయానగర్ కాలనీలోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీగణేశ్ హాజరై కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌తో కలిసి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రాంతంలో ఛత్రపతి శివాజీ, దక్షిణాదిలో సర్దార్ సర్వాయి పాపన్న మొగలులపై దండెత్తి రాజ్యాధికారాన్ని సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులతో పాటు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం బల్వంత్‌రెడ్డి, ముప్పిడి మధుకర్, మారుతిగౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.


బోయినపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్, జంపన ప్రతాప్

కంటోన్మెంట్ ఐదో వార్డులో..

మారేడుపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ఐదో వార్డులోని సంజీవయ్యనగర్‌లో రేణుక ఎల్లమ్మ గౌడ సంఘం ప్రెసిడెంట్ నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దాల నరసింహ హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీశైలంగౌడ్, రాముగౌడ్, మధుసూదనుగౌడ్, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేష్ గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, చందుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నరసింహయాదవ్ తదితరులు


సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

నల్లపోచమ్మ చౌరస్తాలో ..

బోయినపల్లిలోని నల్లపోచమ్మ చౌరస్తాలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, ఆరవ వార్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్‌లతో కలిసి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పోరాట యోధుడు సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి గౌడసంఘం నాయకులు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో మెరుగైన వైద్యం

● ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. సోమవారం సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన సుమారు 31మంది లబ్ధిదారులకు రూ.10లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సందర్భాల్లో తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, నాయకులు ఆలకుంట హరి, బెజ్జంకి రాజేష్, పాక సాయి, మనోహర్, రవీంద్రసాగర్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.


సీతాఫల్‌మండిలో త్రీస్టార్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్, యువనాయకులు తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్, సుంకు రామచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అసోసియేషన్ సభ్యులు కృష్ణ, చెన్నయ్యగౌడ్, భాస్కరరావు, సాయినాథ్, కృష్ణ, అశ్విన్, బాలాజీ శాలువాతో సత్కరించారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్‌నగర్‌లోని లోధా అపార్ట్‌మెంట్ వెనక ఇండస్ట్రీయల్ ఏరియాలోని శ్రీ పబ్బా ఆంజనేయస్వామి, శ్రీ నల్ల పోచమ్మ ఆలయాల పునర్నిర్మాణ పూజల్లో తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భూపాల్‌రెడ్డి, శివశంకర్, యాదగిరి, రాజు, పటేల్, బీఆర్‌ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, ఖలీల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

● జెక్‌కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కంజర్ల రమేష్(57) అనారోగ్యంతో మృతిచెందాడు. ఈయన కుటుంబసభ్యులను తలసాని పరామర్శించారు.


మారేడుపల్లిలోని న్యూ క్లబ్ నూతన కమిటీ సభ్యులు సోమవారం వెస్ట్ మారేడుపల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నూతన కమిటీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, కోశాధికారి తరుణ్, సభ్యులు రాజశేఖర్, సుజయ్, విజయ్ కుమార్, సాయికృష్ణ, తదితరులు ఉన్నారు.

- మారేడుపల్లి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం పింఛన్ల పెంపు హామీని అమలు చేయాలి

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

సరూర్‌నగర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన పింఛన్ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో తమ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ అన్నారు. పింఛన్ల పెంపు డిమాండ్‌తో సెప్టెంబరు 9న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభపై చర్చించే నిమిత్తం ఆదివారం రాత్రి బడంగ్‌పేట్‌లోని పీఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, వితంతు పింఛన్లను పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచి అధికారం చేపట్టిన తర్వాత సదరు హామీని విస్మరించిందని ఆయన విమర్శించారు. ఎంతో ఉద్యమ చరిత్ర ఉన్న ఎమ్మార్పీఎస్.. పింఛన్ల పెంపు అంశంపై సైతం ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వాన్ని మేల్కొలపడానికి గాను సెప్టెంబరు 9న పెరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ సభకు తరలిరావాలని మంద కృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాబుమాదిగ, రవిమాదిగ, కృష్ణమాదిగ, అమ్రేశ్‌మాదిగ, సుధాకర్‌మాదిగ, యాదయ్యమాదిగ, శ్రీశైలంమాదిగ, ఎల్లయ్యమాదిగ, ఇందిరమాదిగ, అరుణమాదిగ, ప్రభాకర్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

వైద్య శిబిరాలు సామాజిక బాధ్యతకు నిదర్శనం

● గవర్నర్ జిష్ణుదేవ వర్మ

హైదరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలు కేవలం వైద్య సేవ మాత్రమే కాదని, ఇది సామాజిక బాధ్యతకు నిదర్శనమని గవర్నర్ జిష్ణుదేవ వర్మ స్పష్టం చేశారు. రాజ్‌భవన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దివ్యాంగుల కోసం ఉచిత మెగా సర్జికల్ కరెక్షన్, హెల్త్ క్యాంపును సోమవారం ఆయన ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, డిసెబుల్ ఫౌండేషన్ ట్రస్ట్, డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్, అగర్వాల్ సేవా దళ్, రవి హీలియోస్ హాస్పిటల్, పిట్టి ట్రస్ట్‌తో పాటు పలు ఇతర సంస్థలు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఉచిత సర్జికల్ విధానాలు, రోగ నిర్ధారణ పరీక్షలు, కంటి పరీక్షలు, కళ్ల అద్దాలు అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ అంతరాలను తగ్గించడానికి ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థలు, వలంటీర్ల ఉమ్మడి కృషి అవసరం అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆమోదించిన దివ్యాంగుల హక్కుల చట్టం గురించి ప్రస్తావించారు. ఈ చట్టం దివ్యాంగులకు సాధికారత కల్పించిందని వివరించారు. ఈ సంవత్సరం నుంచి గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డ్‌లో దివ్యాంగుల కోసం ప్రత్యేక కేటగిరీని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పారా ఒలింపిక్ పతక విజేత జీవన్జీ దీప్తి, ఆదిత్య మెహతా ఫౌండేషన్లను అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాలను, కారుణ్య బదిలీల డిమాండ్లను ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కలెక్టర్ హరి చందన, గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవానీశంకర్, దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ వీరయ్య పాల్గొన్నారు.

జలమండలిలో కారుణ్య నియామకాలు చేపట్టాలి

● తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ నేతలు

పంజాగుట్ట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జలమండలిలో కారుణ్య నియామకాలు చేపట్టి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు సి.సతీష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కాంగార్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి, తెలంగాణ వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కల్లెం రాజ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభ్యర్థనను యాజమాన్యం పక్కనపెట్టి, కారుణ్య నియామకాలపై ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు. దరఖాస్తు అందజేసిన పది పని దినాలలోపు కారుణ్య నియామక ప్రతిపాదనను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, మరణించిన ఉద్యోగులపై ఆధారపడిన వారిని నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అధిక పని చేసిన ఉద్యోగులకు ఓటి చెల్లించాలని, డైలీ వేజ్ ఉద్యోగులకు ఎస్‌ఎస్‌ఆర్ రేట్స్ ప్రకారం వేతనాలు చెల్లించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట ఆయా యూనియన్‌ల నాయకులు అల్లి శ్రావణ్ కుమార్, ఎండీ జహంగీర్, బి.దేవేందర్, అక్తర్ అలీ, భూమయ్య, సీతయ్య, సి.రాజు, కె.ఆనంద్‌రెడ్డి, అజయ్‌నాథ్, లక్ష్మణ్ యాదవ్, గౌస్ పాషా, బి.మహేష్ పాల్గొన్నారు.


జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సతీష్ కుమార్, రాజిరెడ్డి, రాజ్‌రెడ్డి తదితరులు

ఐపీఎస్‌సీ డ్యాన్స్ కాంపిటేషన్ విజేత యశిత

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ పబ్లిక్ స్కూల్స్ కాన్ఫరెన్స్(ఐపీఎస్‌సీ) 2025లో భాగంగా నిర్వహించిన డ్యాన్స్ కాంపిటేషన్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని యశిత బంటియ విజేతగా నిలిచారు. బంటియ ఫర్నిచర్స్ అధినేత సురేందర్ బంటియ మనవరాలు యశిత. జోధ్‌పూర్‌లోని రాజమాత కృష్ణ కుమారి గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన డ్యాన్స్ పోటీల్లో హెచ్‌పీఎస్ తరఫున పోటీల్లో పాల్గొన్న యశిత విజేతగా నిలిచారు. యశిత కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని ఆమె తల్లిదండ్రులు అమిత్, మానసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ డ్యాన్స్ కాంపిటేషన్‌లో దేశవ్యాప్తంగా 26 పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులు పాల్గొనగా దక్షిణ భారతదేశం నుంచి హెచ్‌పీఎస్ మాత్రమే పాల్గొన్నదని హెచ్‌పీఎస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఐపీఎస్‌సీలో ప్రతిభ చూపి పతకాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, హెచ్‌పీఎస్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.


పతకాలతో యశిత బంటియ

బొల్లారంలో కారుపై కూలిన భారీ వృక్షం

తిరుమలగిరి ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూమి తడవడంతో ఆదివారం రాత్రి బొల్లారం డౌటన్ బజార్ స్నేహ కాలనీ నాలాకు ఆనుకుని ఉన్న ఓ భారీ వృక్షం కూలి కారుపై పడింది. కాలనీవాసులు కంటోన్మెంట్ అధికారులకు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. సోమవారం ఉదయం కంటోన్మెంట్ అధికారులు, విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి చెట్టును తొలగించారు.


కారు మీద కూలిన వృక్షం


జెక్ కాలనీలో మొక్క నాటుతున్న కాలనీవాసులు

జెక్ కాలనీలో వనమహోత్సవం

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీలో సోమవారం వన మహోత్సవాన్ని కాలనీవాసులు నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు సుమారు 200కు పైగా మొక్కలను కాలనీవాసులకు అందజేశారు. కాలనీలోని పలు ప్రాంతాల్లో జెక్‌కాలనీ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు డా.మల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, కాలనీ ప్రతినిధులు రాజ, కొండ్రాజు, సుబ్బరాజు, వెంకట్ సోమ, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వివిధ కేసుల్లో పట్టుబడిన 7 ద్విచక్ర వాహనాల వేలంపాటను నేడు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు అమీర్‌పేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పటేల్ బానోత్ తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వ్యక్తులు ధరావత్ చెల్లించాలని ఆయన సూచించారు. వాహనం దక్కించుకోని వారు ధరావత్ తిరిగి తీసుకోవచ్చని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు నరసింహ

ఓయూలో కొత్త హాస్టల్‌కు 'మూసీ' పేరు పెట్టాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్న కొత్త హాస్టల్‌కు మూసీ నది పేరు పెట్టాలని ఓయూ జేఏసీ నాయకులు వలిగొండ నరసింహ సూచించారు. సోమవారం ఆర్ట్స్ కాలేజీ ఆవరణ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునర్జీవన కార్యక్రమానికి మద్దతుగా ఓయూలో హాస్టల్స్‌కు నదుల పేర్లు పెట్టే ఆనవాయితీని కొనసాగిస్తూ హాస్టల్ భవనానికి మూసీ నది పేరు పెట్టాలని విద్యార్థులందరి పక్షాన వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, యూనివర్సిటీ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.